# పత్రికా ప్రకటన

హైదరాబాద్

జనవరి 26, 2015

హెచె ఎం ఆర్ భవన్ లో 66వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హెచె ఎం ఆర్ ఎం.డి ఎన్వీఎస్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగ్రంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి రైల్వే సంబంధిత ప్రజా రవాణా వ్యవస్థ అవసరమని, అందులో భాగంగానే మెట్రో రైలు ప్రాజెక్ట్ వచ్చిందని తెలిపారు. ప్రపంచంలోనే పిపిపి మోడల్లో చేపట్టే అతి పెద్ద ప్రజా రవాణా ప్రాజెక్టు అని, మెట్రో రైల్ ప్రాజెక్టు పనులను ప్రతీ ఒక్కరూ ఆసక్తిగా గమనిస్తున్నారని, ప్రాజక్టు పూర్తిచేసేందుకు హెచ్ ఎం ఆర్ అధికారులు మరింత పట్టుదలతో కృషిచెయ్యాలని అన్నారు.ముఖ్య మంత్రి గారి అలోచనలకు అణుగుణంగా హైదరాబాద్ ను విశ్వ నగరంగా తీర్చిదిద్దే భాగంలో హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ అంతర్భాగం అవుతుందని ఆయన అన్నారు. ఇంతే కాకుండా, ఈ ప్రాజెక్ట్ వల్ల హైదరాబాద్ కాలుష్య రహిత నగరంగా పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణంతో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో వుంటుందని అన్నారు.

ఈ కార్యక్రమం లో హెచ్ ఎం ఆర్ ఛీఫ్ ఇంజనీర్ Md.జియావుద్దీన్ , ఛీఫ్ ఇంజనీర్ (రైల్వేస్) మున్నా కుమార్, ఛీఫ్ సిగ్నల్లింగ్, టెలీ కమ్యూనికేషన్స్ ఇంజనీర్ లక్ష్మణ్ మరియు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంబంధాల అధికారి

హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్.



MD, HMR Mr. NVS Reddy unfurling the National Flag on 66th Republic Day Celebrations at Metro Rail Bhavan on Monday (January 26, 2015)



MD, HMR Mr. NVS Reddy unfurling the National Flag on 66th Republic Day Celebrations at Metro Rail Bhavan on Monday (January 26, 2015)